చేసిన అభివృద్ధి పనులే మళ్లీ గెలిపిస్తాయి

మంత్రి చామకూర మల్లారెడ్డి

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన భోగారం మాజీ ఎంపీటీసీ చుంచు హేమలత పర్వతాలు యాదవ్

కీసర, నవంబర్ 11 : సీఎం కేసీఆర్ హయాంలో చేపట్టిన పలు రకాల అభివృద్ధి పనులే వచ్చే ఎన్నికల్లో తన గెలుపునకు విజయ సోపానాలు అవుతాయని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందని మంత్రి అన్నారు. భోగారం మాజీ ఎంపీటీసీ చుంచు హేమలత పర్వతాలు యాదవ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు శనివారం బీఆర్ఎస్ పార్టీలో మంత్రి సమక్షంలో చేరారు. మాజీ ఎంపీటీసీ హేమలతకు మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలను అందించామన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా తాను స్వచ్ఛందంగా కూడా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లను పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, మేడ్చల్ మార్కెట్ డైరెక్టర్ గన్నేర్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ నేతలు పడమటి నర్సింహారెడ్డి, డబ్బి నర్సింహారెడ్డి, చెప్పాల వెంక ట్రాంరెడ్డి, నత్తి భూపాల్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

దీపావళి పండుగ సందర్భంగా మంత్రి మల్లారెడ్డిని శనివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు బండి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శరణ్, మోహన్, కృష్ణ, మధుసూదన్‌రెడ్డి, వేణు, బద్రి తదితరులు. – పీర్జాదిగూడ, నవంబర్ 11

ఆత్మీయ సమ్మేళన నానికి అపూర్వ స్పందన

బోడుప్పల్, నవంబర్ 11 : సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు డాక్టర్ ప్రీతిరెడ్డి అన్నారు. శనివారం బోడుప్పల్ బొమ్మక్ బాలయ్య గార్డెన్‌లో పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మేయర్ బుచ్చి రెడ్డిలో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మేడ్చల్ నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టించిన మంత్రి మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు ప్రతిఒక్కరూ మద్దతు తెలపాలని కోరారు. మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ.. బోడుప్పల్‌లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించిన ఘనత సీఎం కేసీఆర్‌కు, మంత్రి మల్లారెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం మేయర్ బుచ్చిరెడ్డి

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రీతిరెడ్డి, పక్కన మేయర్ బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి తదితరులు

మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని గడపలేదని, వాటిని కొనసాగించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్ బొమ్మక్ సుగుణబాలయ్య, శ్రీనివాస్, వివిధ వ్యాపారస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

బీఆర్ఎస్ నాయకుడు చామకూర భద్రారెడ్డి

ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న చామకూర భద్రారెడ్డి

ఘట్‌కేసర్, నవంబర్ 11 : ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మేడ్చల్ నియోజక వర్గం బీఆర్ఎస్ నాయకుడు చామకూర భద్రారెడ్డి ఓటర్లను కోరారు. శనివారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వార్డుల్లో ఇక్కడి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఘట్‌కేసర్ ప్రాంతం తెలంగాణ రాక ముందు ఏ విధంగా ఉండే, ప్రస్తుతం ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నదో గమనించి ఓట్లు వేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గాన్ని మంత్రి మల్లారెడ్డి సంపూర్ణంగా అభివృద్ధి చేశారని తెలిపారు. గ్రామాలు, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి మల్లారెడ్డి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారన్నారు. ప్రభుత్వ నిధులతోపాటుగా మల్లారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో కూడా ప్రజలకు కావాల్సిన రోడ్లు, ఆలయాలు, ఇతర సౌకర్యాలను కల్పించారన్నారు. ప్రజలు గమనించి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను, మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డిని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర మనుగడ

అవుషాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కొండల్ రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 11 : బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రానికి మనుగడ ఉంటుందని మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తెలిపారు. మండల పరిధి అవుషాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక ఆర్థిక, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నందున ప్రతిఒక్కరూ బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారం కట్టబెట్టాలని చెప్పారు. మండల పరిధి కొర్రెములలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, మండల సీనియర్ నాయకుడు దుర్గరాజు గౌడ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవుషాపూర్ ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్, పంచాయతీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కొర్రెముల ఉప సర్పంచ్ రాజు, నాయకులు నాగార్జున, ఆనంద్, నాగేశ్ గౌడ్, బాలరాజు, నర్సింగ్ యాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

గౌడవెల్లిలోని సాకెత్ గృహ సముదాయంలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి

మేడ్చల్ రూరల్, నవంబర్ 11 : నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన మంత్రి మల్లారెడ్డి గెలుపునకు ప్రతిఒక్కరూ సహకరించి కారు గుర్తుకు ఓటేయాలని మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి కోరారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామ పరిధి సాకేత్ గృహ సముదాయంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులు వెచ్చించి చేపట్టిన అభివృద్ధితో గ్రామాల్లో సీసీ రోడ్లు, ఆలయాల అభివృద్ధి, కుల సంఘాల భవనాలు వెలిశాయని తెలిపారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు మంత్రి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పెంటమ్మ, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, వార్డు సభ్యుడు సుదర్శన్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ప్రచారం

బోడుప్పల్ 19వ డివిజన్ పరిధి బృందావన్ కాలనీలో బొమ్మక్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బోడుప్పల్‌లోని 28 డివిజన్లలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌కు మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, హలీముద్దీన్, కల్పన తదితరులు పాల్గొన్నారు. – బోడుప్పల్, నవంబర్ 11